


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 18 నవంబర్ 2025

పేజీలు 12




## సమస్యలకు నిలయంగా వసతి గృహాలు


వివరాలు 5లో

- చంద్రగిరి బీసీ బాలికల వసతి గృహంలో మరుగుదొడ్లు, స్నానపు గదులు లేక విద్యార్థినుల ఇక్కట్లు
- తాగునీరు కరువే..!
- విద్యార్థినుల అవస్థలు పట్టించుకోనే వారెవ్వరూ...?

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణంలో వెనుకబడిన తరగతుల సమీకృత బాలికల వసతి గృహం సమస్యలకు నిలయంగా మారింది. విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్న కనీసం పట్టించుకునే వారే కరువయ్యారు. స్నానపు గదులు లేక మరుగుదొడ్లు లేక విద్యార్థులు అవస్థ పడుతున్నారు. వెనుకబడిన తరగతుల విద్యార్థినీల కోసం ఎంతో ఉన్నత ఆశయంతో ప్రభుత్వం వసతి గృహాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ దాదాపు వందలాదిమంది విద్యార్థినిలు వసతి పొందుతున్నారు. మూడో తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్థీనీలు ఎక్కడ విద్యను అభ్యషిస్తున్నారు. ఇక్కడ విద్యార్థినులు సమస్యలు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారు.

### డయల్ యువర్ ఎస్పీడీసీఎల్

## సిఎండికి స్పందన



- విద్యుత్ సమస్యలపై 67 మంది ఫిర్యాదు
- సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి


2లో

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఎపిఎస్పిడిసిఎల్ నిర్వహిస్తున్న 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది.

### ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ పద్మావతి అమ్మవారి

## బ్రహ్మోత్సవాలు





బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహ ణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన జరి పారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. అనంతరం ఈవో

మిగతా 8లో..

### పిజిఆర్ఎస్ ఫిర్యాదులను

## సత్వరమే పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

5లో..



### చిన్నశేష వాహనంపై వాసుదేవుడు అలంకారంలో

## శ్రీ పద్మావతి అమ్మవారి అభయం



వివరాలు 8లో






### విజ్ఞానం ప్రపంచానికి

## వ్యాప్తి చెందాలి

### శ్రీనివాస ఆడిటోరియంలో

## వీసీ నర్సింగరావు

వివరాలు 5లో



### సముద్ర తీరంలో

## భీకర శబ్దాలు

### తీర ప్రాంత గ్రామాలలో భయంకరమైన చలిగాలులు

వాతావరణంలో తుఫాన్ ప్రభావం కనిపించడంతో బంగాళాఖాతంలో పెను మార్పులు చోటు చేసుకోవడంతో తీరంలో అల్లకల్లోలంగా మారింది. **వాకాడు, మేజర్ న్యూస్..**

2లో

## పాలసముద్రం మండల పార్టీ అధ్యక్షులు సన్మానించిన సింగిల్ విండో అధ్యక్షులు



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** పాలసముద్రం మండ లం నూతనంగ ఎన్ని కైన మండల పార్టీ ప్రెసిడెంట్ తాళ్లూరు శివ నాయుడు వారి స్వగృహం నందు సింగిల్ విండో చైర్మన్ మాదిరాజు జనార్ధన రాజు ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సముద్ర తీరంలో భీకర శబ్దాలు

**వాకాడు, మేజర్‌న్యూస్** వాతావరణంలో తుఫాన్ ప్రభావం కనిపించడంతో బంగాళాఖాతంలో పెను మార్పులు చోటు చేసుకోవడంతో తీరంలో అల్లకల్లో రంగా మారింది. గత రెండు రోజులుగా సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో ఉష్ణోగ్రత లెవెల్స్ బాగా తగ్గిపోయి పగలు సైతం చలి గాలులతో ప్రజలు గజ గజవణుకుతున్నారు. ఈ క్రమంలో సోమవారం జిల్లాలోని చిల్లకూరు, కోట, వాకాడు. తడ, సూళ్ళూరుపేట తీర ప్రాంత మండలాల్లో తూపిలిపాళెం సముద్రం అల్లకల్లోలంగా మారింది. సముద్ర అంతర్భాగంలో అలలు సుడులు తిరుగుతూ ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దాదాపు 10 మీటర్లు ఎత్తు వరకు అలలు సుడులు కొడుతూ ఎగసిపడుతున్నాయి. కార్తీక మాసంలో భక్తులతో కళ కళలాడాల్సిన సముద్ర తీరం వాతావరణ మార్పుతో జన సంచారం లేకుండా బోసిపోయింది. సముద్రంలో భక్తి స్నానాలు చేయలేకున్నా కనీసం నెత్తిన నీళ్లు చల్లుకుందామన్నా దాదాపు 35 మీటర్లు వరకు సముద్రం ముందుకు జరిగి భయంకరంగా మారడంతో భక్తులు నిరాశతో వెనుతిరిగి వెళుతున్నారు. మరో రెండు రోజుల పాటు తీర ప్రాంత గ్రామాల్లో చలిగాలులు, వర్షం పడుతుందని వాతావరణ శాఖ' హెచ్చరికలు జారీ చేయడంతో మత్స్యకారులు అప్రమత్తమై వేటకు వెళ్ళకుండా ఒడ్డుకు పరిమితమయ్యారు.

# డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండి'కి స్పందన

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఎపిఎస్పిడిసిఎల్ నిర్వహిస్తున్న 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. స్థానిక ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ సిఎండి కార్యక్రమం జరిగింది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 67 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకు వచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్ మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ఫార్మర్ల మార్పు, లో-ఓల్టేజ్ సమస్య., ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ అంశాలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ వినియోగ దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని వివరించారు. గతంలో 'డయల్ యువర్ సిఎండి' ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలలో అధిక శాతం సమస్యల్ని ఇప్పటికే పరిష్కరించామన్నారు. సాంకేతికపరమైన అడ్డంకులున్నవి మాత్రమే పెండింగులో వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి.హెచ్.జానకి రామ్, జె.రమణా దేవి, ఎన్. శోభావాలెంటీనా, కె.ఆదిశేషయ్య, యం. మురళీకుమార్, పి.సురేంద్ర నాయుడు, జనరల్ మేనేజర్లు చక్రపాణి, రాజశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, బాస్కర్ రెడ్డి, ప్రసాద్, వెంకట రాజు, విజయన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల కృషితో పౌర గ్రంథాలయాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గ్రంథాలయాల ఆవిర్భా వంలో గ్రంథాలయ ఉద్యమకారుల కృషి వల్లే నేడు ప్రజలకు పౌర గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయని కె.ఆదిలక్ష్మి తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అన్నమయ్య కూడలిలోని గ్రేడ్-1 గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ యస్. ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, గాడి చర్ల హరిసర్వోత్తమ



రావులను గ్రంథలయాధికారి జె.శివ ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రాంతీయ గ్రంథాలయం గజిటెడ్ లైబ్రేరియన్ కె.ఆదిలక్ష్మి, యస్.వి పాలిటెక్నిక్ గ్రంథాలయాలధికారి కె.నటరాజన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉద్యమం ద్వారా ప్రజలకు అందుబాటులోకి వచ్చిన గ్రంథాలయాలను నేటి యువతీ వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నడ్డినారాయణ, కె.జగన్నాథ రెడ్డి, వి.మునిరాజ, గ్రంథాలయ సిబ్బంది రెడ్డమ్మ, నాగరని, గోవిందరాజులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్, ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో కళత్తూరు గ్రామాలలో సేవా కార్యక్రమాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా కేవిబి పురం మండలం రాయల చెరువుకు గండి పడటంతో 20 అడుగులు మేర చెరువు కట్ట తెగి దగ్గరలో ఉన్నటువంటి కెవిబిపురం మండలం కళత్తూరు గ్రామం, పాతపాలెం గ్రామాలు నీట మునగడం జరిగింది. ఈ సందర్భంగా కళత్తూరు గ్రామ ప్రజలు ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు, పశువులను కోల్పోవడం జరిగింది. ఆ ప్రాంత ప్రజలు తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు లేక వారం రోజులపాటు ఇబ్బందులకు గురవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం శ్రీ సరస్వతీ శిశు మందిర్, సేవా భారతి ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళత్తూరు గ్రామంలో 450 కుటుంబాలు పాతపాలెం నందలి 60 కుటుంబాలకు చీరలు , దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైనా ఎప్పుడైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎటువంటి లాభాపేక్ష లేకుండా తక్షణమే ముందుండి సేవ చేయడంలో ఆర్ఎస్ఎస్, శ్రీ సరస్వతి శిశు మందిరాలు ముందు ఉంటాయని, అందులో భాగంగానే కళత్తూరు నందు సంభవించిన ప్రకృతి వైపరీత్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ గ్రామ ప్రజలకు సహాయ సహకారాలను అందించడం జరిగింది అన్నారు. మానవసేవయే మాధవసేవ అనే భావంతో ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ పెద్దలు అంజూరు బాలసుబ్రమణ్యం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షులు చాగణం భక్తవత్సలయ, మంగిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగరాజులు, ఉమా శంకర్, అమరావతి, పద్మశ్రీ, కిషోర్, తరుణ్, చందు, ప్రసాద్, సుధాకర్ పాఠశాల మాతాజీలు పాల్గొనడం జరిగింది.

## శ్రీ కొండమల్లీశ్వర స్వామికి కార్తీక మాస పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీశ్వర స్వామికిసోమవారం నాలుగవ కార్తీక మాసం పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు . ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామినిభక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


# హిందూపురాన్ని అశాంతి 'పురం'గా మారుస్తున్నారు

## వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జయకుమార్ రెడ్డి



**తడ, మేజర్‌న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే బాల కృష్ణ ప్రోద్భలంతోనే ఆయన పీఏల ఆదేశాల మేరకు టీడీపీ గూండాలు హిందూపురం వైఎస్సార్సీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం తిరుపతి జిల్లా సూళ్లూరు పేట నియోజకవర్గంలోని తడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టిడిపి శ్రేణులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రయత్నించే ఇటువంటి అరాచక చర్యలు ఎప్పటికీ సహించబోవడం లేదని స్పష్టంచేశారు. కార్యాలయాలపై దాడులు చేయడం అంటే ప్రజల ప్రతినిధి సంస్థలపై దాడి చేసినట్టేనని పేర్కొన్నారు. పోలీసులు మొత్తం ఘటనను ప్రత్యక్షంగా చూసినా చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమని, ఇది న్యాయవ్యవస్థను ఎక్కడికి నెట్టేస్తుందో ఆలోచించాల్సిన సందర్భమని తెలిపారు. పరిస్థితిని పరిశీలించడానికి వెళ్లే నాయకులను అడ్డుకోవడం రాజ్యాంగపరమైన హక్కులను పూర్తిగా ఉల్లంఘించినట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార మదంతో రెచ్చిపోయిన టిడిపి శ్రేణులు ప్రజాస్వామ్యాన్ని మింగేసే రీతిలో వ్యవహరిస్తున్నారని, హిందూపురంలో అశాంతి వాతావరణాన్ని రెచ్చగొట్టే కుట్ర స్పష్టంగా కనిపిస్తున్నదని జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భయపెట్టే ప్రయత్నంగా ఈ దాడులు జరుగుతున్నాయని, కానీ పార్టీ శ్రేణులు ఎంత ఒత్తిడి వచ్చినా ప్రజల కోసం వెనక్కి తగ్గబోమని పునరుద్ఘాటించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అణచివేయాలనే ఉద్దేశంతో జరుగుతున్న అరాచకాలకు ప్రజలు సమాధానం ఇచ్చే రోజు దూరంలో లేదని, దాడులకు పాల్పడిన వారిపై తప్పనిసరిగా న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతేనని, దాడులు, ధ్వంసాలు రాజకీయ సంస్కృతికి మచ్చ అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## నేడు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు




**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** యర్రావారి పాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో నేడు రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, అన్ని రెవిన్యూ గ్రామాల రెవిన్యూ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రెవిన్యూ సదస్సు ను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో తెలియజేయాలని కోరారు. సంబంధిత గ్రామాల రెవిన్యూ అధికారులు తప్పని సరిగా హాజరు అయి రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలన్నారు.

## తెలుగుదేశంలో కార్యకర్తలకు ప్రాధాన్యం



**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే నాయకులని వారికి ఎపుడూ ప్రాధాన్యం ఉంటుందని సీడ్ ఎపి జోనల్ కో–ఆర్డినేటర్ దీపక్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం తిరుపతి పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ దీపక్‌రెడ్డిని కలసుకున్నారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకోవాలని సమచించారు. ప్రతి నెల కచ్చితంగా సమావేశం నిర్వహించాలని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని తెలిపారు. సునీల్‌కుమార్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పార్టీ కోసం కష్ట పడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులన్నింటిలో ప్రాధాన్యం ఇస్తూ కేటాయిస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

## 23న కోటలో రాజ్యాంగ దినోత్సవ బహిరంగ సభ



**కోట, మేజర్‌న్యూస్:** ఈనెల 23న కోర్టులో జరిగే రాజ్యాంగ దినోత్సవం సభనురాష్ట్ర జయప్రదం చేయాలని బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీసూర్ మాధవ్ పిలుపునిచ్చారు. సోమవారం బహుజన ఐక్యవేదిక బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను సోమవారం మిజూరు మాధవ్ ఆవిష్కరించారు. గూడూరు ప్రాంతం నుంచి 50 వేలు ఆర్థిక సహకారం అందించిన గూడూరు నాయకులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జడ్డ వెంకటయ్య, పర్వతాల వెంటరమణయ్య లను బహుజన ఐక్యవేదిక నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాసరి సుందరం, పొలమల్లి, కర్లపూడి వెంకటరమణయ్య, పనబాక హేమంత్,పసల చిరంజీవి, పామల రాజగోపాల్, దాసరి అశోక్ కాంబ్లె, దార్ల ఏడుకొండలు, పిండి కేశవ్, కమతం పోలయ్య, ఏలూరు దేశయ్య, కుదురు కోటి, కుదురు సూర్య, నవకోటి బాబురావు, గొంజి ప్రదీప్, మీజూరు మురళి, ఇన్నమాల రాజముని, కనుపూరు కృష్ణయ్య, జోరెపల్లి తేజ,భూపాతి పోలయ్య, బైనసురేష్, భూపాతి సాయి, రాజా, మహీదర్ ,పాముల మహేష్, ప్రేమ్,ఎన్. వెంకటేశ్వర్లు, చిరంజీవి, జైలుద్దీన్, కె.హరికృష్ణ, వై.సాయికళ్యాణ్, అవినాష్, ఎం.కస్తూరయ్య, కె. సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కాకువారిపాలెంలో విద్యా వికాస కేంద్రం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కాకువారిపాలెం గ్రామంలో శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా వికాస్ కేంద్రాన్ని గ్రామ సర్పంచఆ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. సోమవారం సాయంత్రం సర్పంచ్ రావుల వెంకటేశ్వర్లు సరస్వతి దేవి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తమ గ్రామంలో పాఠశాలను తన చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో తమ గ్రామంలో పాఠశాల ప్రారంభించినందుకు ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వరరావుకు సర్పంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకుడు కోటేశ్వరరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ధనుంజయ గౌడు, బియస్పి రాష్ట్ర కార్యదర్శి ఎన్ భాస్కర్ గౌడ్, విద్యా వికాస కేంద్రం ఉపాధ్యాయురాలు రవిదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.




## రైతులకు యూరియా పంపిణీ చేసిన స్వామి దాస్



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముక్కళత్తూరు గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం నాడు మండల టిడిపి అధ్యక్షులు స్వామి దాస్ రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు . తర్వాత ఆయన మాట్లాడుతూ రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమని రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు అదేవిధంగా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ మనకు దొరకడం మన అదృష్టం అన్నారు తర్వాత పలువురు నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తల్లి-కుమారుడు

### – కమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలలో హృదయపూర్వక ఘనసన్మానం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హృదయాన్ని హత్తుకునే అరుదైన ఘట్టం. ఇదే పాఠశాలలో తల్లి–కుమారుడు ఇద్దరూ ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్లుగా సేవలు అందిస్తున్న నేపథ్యంలో వారికి ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఎస్.జె.కామేశ్వరి, డీఎస్ సి 2008లో ఎంపికై పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం)గా ప్రతిష్ఠాత్మక సేవ కొనసాగిస్తున్నారు. ఇటీవల మెగా డీ ఎస్ సి 2025లో ఎంపికైన ఆమె కుమారుడు ఎం.ఎన్ భరద్వాజా, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)గా ఇదే పాఠశాలలో చేరడంతో పాఠశాల వాతావరణం ఆనందభరితమైంది. ఈ విశేష సందర్భం పురస్కరించుకొని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ డైరెక్టర్ చిన బాబు పాఠశాలకు విచ్చేసి, తల్లి, కొడుకుల ఇద్దరి సేవాభావాన్ని గుర్తించి శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కుటుంబ వారసత్వం కొనసాగడం సమాజానికి ఆదర్శమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు సభాపతి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ నాయిక్ ,జయశ్రీ,హిమ బిందు,శోభ రాణి,విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ దిశ మార్చే వేదిక విశాఖ : ఎమ్మెల్యే పాశం

**గూడూరు, మేజర్‌న్యూస్:** వైజాగ్‌లో నిర్వహించిన సిఐఐ సదస్సు ఆంధ్రప్రదేశ్ దశ దిశ మార్చే వేదికని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఇతర దేశాలకు వెళ్లి మన ముఖ్యమంత్రి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని చేసిన పర్యటనలు ఫలితమే సిఐఐ సదస్సు అన్నారు. సిఐఐ సదస్సులో 613 ఒప్పందాలు ద్వారా 1325716 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. దీని వలన 16 లక్షల 13 వేల 188 ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. అంచనాలకు మించి ఈ రోజు పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ కు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలను వేరే రాష్ట్రాలకు తరిమేస్తు నేడు పెట్టుబడులకు కేరాఫ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మా నాయకులు కష్టపడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం దెబ్బకు రాష్ట్రం వదిలి వెళ్లిన కంపెనీలు కూడ మా నాయకుడుని చూసి తిరిగి రాష్ట్రం కు వస్తున్నాయన్నారు. విజన్ గల నాయకుని పని తీరుకు నిదర్శనమని అన్నారు. మా నియోజకవర్గంలో కూడా క్రిస్ సిటీ ఏర్పాటుతో అభివృద్ధి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.




## 27 మంది సచివాలయం సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు : జిల్లా కలెక్టర్



**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్:** 27మంది సచివాలయం సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు సోమవారం ఓ ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. ప్రకటనలోని సారాంశం క్రింది విధంగా ఉన్నది జిల్లాలో మొత్తం 612 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో పనిచేయవలసిన సిబ్బంది సంఖ్య 4,477 ఉండగా, ప్రస్తుతం 4,040 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 437 మంది విధులకు హాజరు కావడం లేదని ఎంపీడీఓ లు మున్సిపల్ కమిషనర్లు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తెలియజేశారు. 437 మందిలో 152 మంది మెడికల్ లీవ్‌లో ఉన్నారు, 251 మంది వివిధ శాఖల్లో డెప్యుటేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు, 27 మంది అనధికారిక సెలవులో ఉన్నారు. దీనిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సచివాలయ సిబ్బంది సచివాలయంలోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితిలో, అనధికారికంగా సెలవులు తీసుకోవడం సరికాదని పేర్కొంటూ, వీరి పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. దీననుసరించి, అనధికారిక సెలవులో ఉన్న 27 మంది సిబ్బందిపై క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా, మెడికల్ లీవ్‌లో ఉన్న 152 మందిని మెడికల్ బోర్డుకు పంపించి పరీక్షలు నిర్వహించి, తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. అందువల్ల, అందరూ ఎంపీడీఓ లు మున్సిపల్ కమిషనర్లు ప్రస్తుతం సెలవులో ఉన్న సిబ్బంది వెంటనే విధులకు హాజరుకావాలని వారికి సూచించాలని ఆదేశించబడింది. ఇందులో ఏ విధమైన ఆలస్యం జరిగినా, సంబంధిత వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

## చిత్తూరు ఎంపీ ని కలిసిన జీడీ నెల్లూరు మండల పార్టీ అధ్యక్షులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ను కలిసారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నూతనంగా ఎంపికైన మండల పార్టీ అధ్యక్షులకు సూచించారు. కార్యక్రమంలో రుద్రయ్య నాయుడు, మోహన్ మురళి, జయశంకర్ నాయుడు, స్వామి దాసు, శివయ్య నాయుడు, చంగల్ రాయల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## 9న పుంగనూరులో విద్యుత్ అదాలత్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** ఈనెల 19వ తేదీ పుంగనూరులోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం నందు విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని ఈ ఈ శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పుంగనూరు డివిజన్ ,సదుం సబ్ డివిజన్ ,పలమనేర్ సబ్ డివిజన్ ,లలోని వినియోగదారులు పరిష్కారం కాని వారి సమస్యలు ఏవైనా ఉంటే బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగు కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు.



## కృష్ణమ్మ జలాలకు జల హారతి ఇవ్వనున్న నారా భువనేశ్వరి

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణం లోని డీకే పల్లి చెరువుకు చేరిన కృష్ణమ్మ జలాలకు నారా భువనేశ్వరి జలహారతి ఇవ్వనున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరమ్మ కుప్పం నియోజకవర్గంలో 4 రోజులు పర్యటన చేయనున్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు కుప్పం డి.కె పల్లి చెరువుకు చేరిన కృష్ణమ్మ జలాలకు జల హారతి ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా సోమవారం డీకే పల్లి చెరువును సందర్శించి భువనమ్మ పర్యటించనున్న స్థలాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ అడ్వైజర్ రాజకుమార్, రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కొత్తపేట ఇంచార్జి అప్పు (ముఖేష్), డీకే పల్లి మాజీ సర్పంచ్ మణి, సోము తదితరులు పరిశీలించారు.

## మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తా



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పాలసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు తాళ్లూరి శివ అన్నారు. ఆయన సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు పలు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమై ప్రజలకు ఉన్న సమస్యలు అడిగి మరీ తెలుసుకున్నారు ఎవరికైనా ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకుని వస్తే ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు తరువాత పలు అభివృద్ధి పనులను పరిశీలించారు కావ్య రాజపురం ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు తరువాత ఆముదాల సచివాలయంలో రైతులకు యూరియా బస్తాలు అందించారు తరువాత ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దులమే లక్ష్యంగా పనిచేస్తానని పాలసముద్రం మండలాన్ని పూర్తిగా టిడిపి కంచుకోటగా మార్చడమే నా లక్ష్యం అని ఆయన అన్నారు తరువాత ఆయనను పలువురు నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాంబశివం శేఖర్ రాజు అరుల్ నాదన్ నవీన్ చౌదరి బాలాజీ నాయుడు నీరజార్జులు నాయుడు వాసు యాదవ్ గోపి మనీ నాయుడు ప్రభాకర్ నాయుడు రోసి నాయుడు హేమాద్రి రామచంద్ర యాదవ్ పాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన శ్రీనాథ్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శ్రీనాథ్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సోమవారం పరామర్శించారు. శ్రీనాథ్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. శ్రీనాథ్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీని శ్రీనాథ్ కుటుంబీకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజ్ కుమార్, స్వతేంద్ర శేఖర్, అప్పు, మంజు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీపద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం

**శ్రీ పద్మావతి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం మహాద్భాగ్యం**

**భక్తుల రద్దీకి అనుగుణంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో టీటీడీ అధికారులు ఏర్పాట్లు పూర్తి : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి**





**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం మహాభాగ్యం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి, సూళ్ళూరుపేట ఎమ్మెల్యేలు పులివర్తి నాని, నెలవల విజయశ్రీ, టిటిడి జేఈఓ వీర బ్రహ్మం, అధికారులు పాల్గొన్నారు. పట్టువస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన మంత్రి ఆలయ అర్చకులు పూర్ణకుంబతో స్వాగతం పలికారు. పద్మావతి అమ్మ వారి దర్శనానంతరం ఆలయమర్యాదలతో వేద మంత్రాలతో ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు మంత్రికి అందించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తిరుచానూరు కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీపద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం వరుసగా రెండవసారి అని తెలిపారు. నవంబర్ 17 నుండి 25 వరకు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా టిటిడి అధికారులు జిల్లా యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎన్డిఏకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆలయాల్లో సముచితమైన ఏర్పాట్ల కారణంగా భక్తుల రద్దీ పెరిగిందని, పంచమి తీర్థం పర్వదినాన సుమారు 50వేల మంది భక్తులు వస్తారని అంచనా ఉందని, అందుకు తగినఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో టిటిడితో పాటు రాష్ట్రంలో గల ప్రధాన ఆలయాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించామన్నారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాల సందర్భంగా నవంబర్ 20న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆలయానికి విచ్చేయనున్నారని, అనంతరం మరుసటిరోజు తిరుమల శ్రీవారిదర్శనం చేసుకుంటారన్నారు. రాష్ట్రం ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్‌గా, రాష్ట్రంలోని అన్నీ నగరాలు, ప్రాంతాలు ఆధ్యాత్మికతతో వెలుగులీనుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి విఎస్ఓ గిరిధర్, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి కార్పొరేషన్ ఉప మేయర్ ఆర్ సి మునికృష్ణ, టిటిడి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 13 వినతులు అందినట్లు నగర సహాయ కమీషనర్ అవినేని ప్రసాద్ తెలిపారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగేంద్ర, ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## 19 నుంచి నారా భువనేశ్వరి కుప్పం పర్యటన

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరమ్మ ఈ నెల 19వ తేదీ నుంచి కుప్పంలో పర్యటించనున్నారు. 4 రోజులు పాటు నియోజకవర్గ పరిధిలోని 4 మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటిస్తారు. ఇటీవల శాంతిపురం మండలం, శివపురం వద్ద నూతనంగా నిర్మించిన ఇంట్లోనే ఉంటూ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు భువనేశ్వరమ్మ పర్యటన ఖరారైంది. దీంతో నారా భువనేశ్వరి పర్యటనకు సంబంధించి టీడీపీ నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.



## అంతర్ కళాశాలల క్రికెట్ విజేత సీకాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాల క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌కు వర్సిటీ పరిధిలోని సుమారు 30 కళాశాలలు క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నమెంట్ హోరాహోరీగా సాగింది. అంతర్ కళాశాల పురుషుల టోర్నమెంట్లో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలువగా, కలికిరి సీకాం డిగ్రీ కళాశాల విద్యార్థులు రెండవ స్థానంలో రన్నరప్‌గా నిలిచారు. విజేతలుగా నిలిచిన సీకాం కళాశాల విద్యార్థులకు రెక్టార్ అప్పారావు, ఎస్వీయూ ఈసి సభ్యులు, సీకాం విద్యాసంస్థల అధినేత డాక్టర్ సురేంద్రనాథ్‌రెడ్డి కలసి ట్రోఫీని, ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ పీడీ ప్రొఫెసర్ ఎం.శివశంకర్ రెడ్డి, సీకాం విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రణీత్, స్వరూప్, విజేతలను అభినందించారు.





## ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో ప్రపంచ ప్రీమేచ్యూర్ దినోత్సవ వేడుక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రీమేచ్యూర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అకాలంలో పుట్టిన శిశువుల సంరక్షణ, వారి ఆరోగ్య సమస్యలు, తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత వంటి అంశాలపై వైద్యులు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి నీయోనేటల్ కేర్ పొందిన చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు హాజరై అనుభవాలను పంచుకున్నారు. డా.ఎం.కిరణ్ కుమార్ నీయోనాటాలజిస్ట్, మాట్లాడుతూ ప్రీమేచ్యూర్ బేబీలకు ప్రత్యేక చికిత్స సమగ్ర వైద్య సంరక్షణ అత్యంత అవసరం. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో, లెవెల్ 3 ఎన్ఐసియు అత్యాధునిక వెంటిలేటర్లు, సిపిఎపి, హెచ్ఎఫ్ఓవి, టిపిఎన్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. డా.లతీష్ కుమార్ రెడ్డి నీయోనాటాలజిస్ట్, మాట్లాడుతూ ప్రీమేచ్యూర్ శిశువులలో శ్వాసకోశ సమస్యలు, తక్కువ బరువు, ఉష్ణోగ్రత నియంత్రణ లోపాలు, ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటాయి అన్నారు డా.శ్రీధర్ ముని, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్, మాట్లాడుతూ మదర్ చైల్డ్ కేర్ సేవలలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తూ, ప్రీమేచ్యూర్ బేబీల ఆరోగ్య సంరక్షణలో మా ఆస్పత్రి కీలక పాత్ర పోషిస్తోంది. అధునాతన సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ టీమ్ఇవి అన్నీ కలిసి అత్యుత్తమ ఫలితాలను అందించడానికి సహాయపడుతున్నారు ముఖ్యంగా అత్యున్నత నాణ్యతను, ప్రజలకు చేరువైన ధరల్లో ప్రీమేచ్యూర్ బేబీలకు కావాల్సిన అన్ని సదుపాయాలు ఒకేచోట అందుబాటులో ఉన్నాయంటే అది మా గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డా.అనంత్-పీడియాట్రిషన్, డా.నిహారిక- గైనకాలజిస్ట్, డా.కనిష్క-లాక్టేషన్ కౌన్సిలర్ మదర్ చైల్డ్ డిపార్ట్‌మెంట్ బృందం పాల్గొన్నారు.



## కుంభాభిషేక మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం కాశిపెంట్ల పంచాయితీ దిగువ కాశిపెంట్ల గ్రామంలో ఘనంగా వరసిద్ది వినాయకస్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సోమవారం దిగువ కాశిపెంట్ల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని మహిళలు హారతులుపట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. యువత బాణాసంచాతో, డప్పుల మోతలతో గ్రామంలో హోరెత్తించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే పూర్ణ కుంభ స్వాగతం పలికిన అర్చకులు, గ్రామ పెద్దలు. వినాయక స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేకపూజలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే పులివర్తి నాని దీవించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే నానికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ వద్దకు విచ్చేసిన గ్రామస్తులను గ్రామంలోని సమస్యలను ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు వైసిపి పాలనలో చెరువుకు వచ్చే మొరవ కాలువ కోతకు గురైనప్పటికీ పట్టించుకోలేదని ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఇరిగేషన్ అధికారులను కాలువను పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ వినాయక స్వామి ఆలయ కుంభాభిసేకంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. దిగువ కాశిపెంట్ల గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెరువుకు మొరవ పారే కాలువ గత వైసిపి పాలనలో కోతకు గురవడంతో అప్పటి నాయకులు యంత్రాంగం పట్టించుకోలేదని రైతులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఆయన స్పందిస్తూ త్వరితగతిన సమస్యను పరిష్కరించి, చెరువునీరు పొలాలపైకి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. చిన్నపిల్లలు, యువత, గ్రామస్థులు, పెద్దలు, ప్రజలు ఆయుఆరోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వినాయక స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# సమస్యల నిలయంగా వసతి గృహాలు

(మొదటిపేజీ తరువాయి)

**స్నానపు గదులు ఉన్న..డోర్లు లేవు...** చంద్రగిరి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాలను బాలికల స్నానాల కోసం 20 స్నానపు గదులు ఉన్న కేవలం రెండు గదులకు మాత్రమే తలుపులు ఉండడంతో స్నానం చేయాలంటే బాలికలు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థినిలు వెల్లడిస్తున్నారు. కనీసం స్నానపు గదులు శుభ్రంగా లేవని, వారానికి ఒక్కరోజు కూడా బ్లీచింగ్ వేసి కడగడం లేదని తెలుపుతున్నారు. స్నానం చేసుకోవాలంటే ఉదయం 4 గంటలకు లేచి స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని బాలికలు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వార్డెన్ కి చెప్పిన పట్టించుకోవడంలేదని, ఈ విషయాలు బయట చెబితే తాట తీస్తామంటున్నారని విద్యార్థినిలు తమ గోడును వెల్లబుచ్చారు.

**తాగునీటికి కటకట...** చంద్రగిరి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సమీకృత వసతి గృహాలలో తాగునీటి సమస్య జఠిలంగా ఉంది. తాగునీరు కావాలంటే హాస్టల్ వెనుక భాగాన ఉన్న ధంసప్ గోడౌన్ వద్ద మినరల్ వాటర్ తెచ్చుకుంటున్నామని విద్యార్థులు తెలిపారు. ఉదయం సాయంత్రం బిందెలు తీసుకొని ప్రతి రూము విద్యార్థినిలు డబ్బులు వెచ్చించి మినరల్ వాటర్ తీసుకొని వెళుతున్నారు. ఆదివారం వస్తే బట్టలు ఉతుక్కునేందుకు కూడా నీళ్లు సరిపోవడం లేదు. వందలాదిమంది విద్యార్థులు ఉన్న బాలికల వసతి గృహం వసతులు లేకపోవడంతో, అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థినిలు అవస్థలు పడుతున్నారు.



ఇకనైనా అధికారులు స్పందించి వసతులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

**ముద్ద అన్నం... నీళ్లసాంబారు...** ఉదయం టిఫిన్, రాత్రిపూట అన్నం ముద్ద ముద్దగా ఉంటుంది. టిఫిన్, అన్నం తినలేక విద్యార్థినిలు అవస్థలు వర్ణనాతీతం. కొన్ని రోజులు పస్తులు ఉన్నామని కొంతమంది విద్యార్థినిలు వెల్లడిస్తున్నారు. కనీసం బయట టిఫిన్ తినాలన్న, బయట నుంచి టిఫిన్‌తెచ్చుకోవాలన్న హాస్టల్ వార్డెన్, సిబ్బంది అనుమతించడం లేదని పెట్టింది తిని చదువుకోవాలని హుకుమ్ జారీ చేస్తున్నారని విద్యార్థినిలు వాపోతున్నారు. గడ్డ కట్టిన అన్నం, నీళ్ల సాంబారు, నీళ్ల రసంతో, నీళ్లుగా ఉన్న మజ్జిగతో తినలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహాల వార్డన్లు కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అధికారులు పట్టించుకోవాలి...** చంద్రగిరి పట్టణం బీసీ బాలికల వసతి గృహాలలో పట్టించుకోవాలని పలువురు విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే విద్యార్థులతో కలిసి హాస్టల్ ముందే బైఠాయిస్తామని వారు హెచ్చరించారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

# 20, 21 తేదీలలో రాష్ట్రపతి తిరుపతి జిల్లా పర్యటన

**ముందస్తు భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ**
**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రోటోకాల్ విధులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**
**పక్కాగా బందోబస్తు నిర్వహణ : ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నవంబర్ 20, 21వ తేదీలలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో



ఆం.ప్ర రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా రానున్నారని, ప్రముఖుల పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని ముందస్తు భద్రతా శ్రేణి లైజన్ (ఎఎస్ఎల్)లో భాగంగా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం ఉదయం రేణిగుంట ఎయిర్పోర్ట్‌లో ఏర్పాటు చేసిన ముందస్తు భద్రత లైజన్ అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఎస్పీతో కలసి సమీక్షించారు. రాష్ట్రపతి తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా ఈనెల 20న మధ్యాహ్నం 3.25గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డుమార్గాన బయలుదేరి 3.55 గం.లకు తిరుచానూరుకు చేరుకొని శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించు కుంటారన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం 4.30 గం.లకు బయలు దేరి 5.20 గం.లకు తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహానికి చేరు కుని రాత్రికి బస చేయనున్నారని తెలిపారు. మరుసటి రోజు 21వ తేదీ ఉదయం 9.30 గంటలకు శ్రీ వరాహ స్వామిని దర్శించుకుని, అనంతరం 10 గంటలకు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారన్నారు. శ్రీవారి దర్శనానంతరం తిరిగి శ్రీపద్మావతి అతిథి గృహానికి చేరుకుని, ఉదయం 10.50 గంటలకు తిరుమల నుండి బయలుదేరి ఉదయం 11.50గంటలకు తిరుపతి విమాశ్రయం చేరుకొని 12గంటలకు హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీస్ అధికారులకు విధులు నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలుపుతూ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాసరావు, నాగభూషణ రావు, వెంకటరాముడు, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్డీఓలు రాంమోహన్, భానుప్రకాష్ రెడ్డి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాథన్, సిఐఎస్ఎఫ్ అధికారి అనురాగ్ యాదవ్, విఎస్ఓ టీటీడీ గిరిధర్, ఐబి అధికారి శిరీషా, డిఎస్పిలు రామకృష్ణాచారి, చంద్రశేఖర్, భక్తవత్సలం, రామ కృష్ణ, చిరంజీవి, ప్రసాద్, రాంబాబు, అంకారావు, వెంకటనారాయణ, డిఎఫ్ఓ రమణయ్య, ఆర్‌టిఓ మురళి మోహన్, డిఎంహెచ్ఓ బాలకృష్ణనాయక్, ఆర్అండ్‌బి ఎస్ఈ రాజానాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వరరావు, డిపిఓ శుశీలా దేవి, డిఐపిఆర్ఓ గురుస్వామి చెట్టి, రేణిగుంట, తిరుపతి తహశీల్దార్లు చంద్ర శేఖర్, సురేష్ బాబు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# విజ్ఞానం ప్రపంచానికి వ్యాప్తి చెందాలి

**వీసీ నర్సింగరావు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజ్ఞానం గ్రంథాలయాల నాలుగు గోడల




నుండి బాహ్య ప్రపంచంలోనికి వ్యాపించాలని ఎస్వీయూ వీసీ నర్సింగరావు అన్నారు. ఎస్వీయూ లైబ్రరీ సైన్స్, గుజరాత్ గాంధీనగర్‌కు చెందిన ఇన్స్టిట్యూట్ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో డెమొక్రటైజింగ్ టువార్డ్స్ వికసిత్ భారత్-2047 అనే అంశంపై వర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియంలో మూడు రోజులు జరగనున్న జాతీయ సదస్సు సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సమాచారం పట్టణ, గ్రామీణ ప్రాంతం అనే తేడా లేకుండా, పేద ధనిక అనే వ్యత్యాసం లేకుండా ప్రజలకు అందుబాటులోనికి వస్తేనే వైజ్ఞానిక ప్రజాస్వామ్యం పది కాలాలపాటు వర్ధిల్లుతుందని తెలిపారు. అనంతరం అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ విజయభాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2047కు అనుగుణంగా సమాచార సేవలు అందించాలని గ్రంథపాలకులకు పిలుపునిచ్చారు. శ్రీలంకయూనివర్సిటీ విసి విజే.శేఖర్ మాట్లాడుతూ శ్రీలంక దేశంలో అనుసరిస్తున్న గ్రంథాలయ పాలసీ గురించి వివరించారు. ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఆచార్య దేవికి మదల్లి మాట్లాడుతూ తాము దేశంలోని వివిధ యూనివర్సిటీలలో మహాసభలు నిర్వహించి వివిధంగా గ్రంథాలయ పాలకులను, గ్రంథాలయ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నామో తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వినియోగం లేనప్పుడు ఎలా ఉండేవి, ఆ తరువాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వచ్చిన తర్వాత ఎలా ఉండేవి విశీకరించారు. అనంతరం భారతదేశంలోని గ్రంథాలయ సమాచార శాస్త్ర ఆచార్యులలో సీనియర్ ఆచార్య సి ఆర్ కరిసిద్దప్పను తిరుపతి పాలిటెక్నిక్ గంథపాలకుడు నటరాజ నాయుడు పట్టు శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ సదుస్సులో శ్రీలంక వర్సిటీ వీసీ విజే శేఖర్, ఇగ్నో వీసీ ఉమా కంజీలాల్, సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ కె సురేంద్రబాబు, ఎస్వీయూ రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు 500 మంది లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 274 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్రపాడేల్, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, డిప్యూటీ కలెక్టర్ వెంకటశివ, కలెక్టరేట్ ఏవో వాసు దేవన్ వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించి



నప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# శబరిమలై యాత్రకు చేగు టీం

**కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఇరుముడులు**
**అయ్యప్ప నామస్మరణలతో శబరిమలై యాత్ర**





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త, చేగుటీం అధినేత చేగు ప్రశాంత్ గుప్తా ఆధ్వర్యంలో పలువురు చేగు టీం సభ్యులు ఆయనతో కలిసి శబరిమల యాత్ర చేపట్టారు. సోమవారం ఉదయం చంద్రగిరి పాతపేట కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి ఇరుముడిలను కట్టారు. అంతకుముందే ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, భజనలు చేశారు. ఓం స్వామియే శరణమయ్యప్ప రామస్మరణలతో కన్యకా పరమేశ్వరి ఆలయం దద్దరిల్లింది. అనంతరం అమ్మవారి ఆలయంలో గురుస్వామి చక్రాల చిన్నిస్వామి ఇరుముడులు కట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో పలువురు చేగు టీం సభ్యులు శబరిమల యాత్రకు బయలుదేరారు. చేగు ప్రశాంత్ గుప్త మాట్లాడుతూ 41 రోజులు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలలు వేసి, భక్తిశ్రద్ధలతో నిష్టగా అయ్యప్పకు పూజలు చేశామన్నారు. అత్యంత వైభవంగా చంద్రగిరిలో పడిపూజ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఎంతో మంది అయ్యప్ప స్వామి భక్తులు పడిపూజ కార్యక్రమానికి వచ్చి వైభవంగా పడిపూజ నిర్వహించామన్నారు. 41 రోజులు మాల ధరించి చేగు టీం సభ్యులు భక్తిశ్రద్ధలతో సోమవారం శబరిమల యాత్రకు పయనమైయమన్నారు. అనంతరం చంద్రగిరి నాగాలమ్మ ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చేగు టీం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి స్వామి, చేగు టీం సభ్యులు టైగర్ గురుమూర్తిరెడ్డి స్వామి, ఆదినారాయణ రెడ్డి పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించండి

**– మంత్రిని కలసిన జనసేన నేత పోకల జనార్ధన్**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ పాలకమండలిలలో తనకు అవకాశం కల్పించాలని చిత్తూరు జిల్లాకు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోకల జనార్ధన్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి విన్నవించారు. మంత్రి రామనారాయణ రెడ్డి శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన సమయంలో శ్రీ పద్మావతి అతిధి గృహంలో జనసేన పార్టీ నేత పోకల జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రితో పాటు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు పోకల జనార్దన్ కూడా వెళ్లారు. తాను జనసేన పార్టీ ప్రారంభించినప్పటి నుంచి ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానని చెప్పారు. పోకల జనార్ధన్ మంచి క్రమశిక్షణ గల నాయకుడని, రాబోయే రోజులలో ప్రకటించే దేవాలయాల పాలకమండలిలలో కూటమి ప్రభుత్వంలో భాగంగా చోటు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తనకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పిస్తే జీవితాంతం ప్రభుత్వానికి రుణపడి ఉంటానని చెప్పారు.

## మత్స్య సహాకార సంఘం నూతన పాలక వర్గం ఎన్నిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్తపేటలో నెలకొన్న శ్రీ అంగాల పరమేశ్వరి దేవాలయం నందు సోమవారం కుప్పం మత్స్య సహకార సంఘముకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మత్స్య సహకార సంఘం నూతన పాలక వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ పాలకవర్గంలో ప్రెసిడెంట్‌గా యన్. సెంథిల్ కుమార్, వైస్ ప్రసిడెంటుగా ఎం.మోహన్ కుమార్, సెక్రటరిగా ఎం.రామ చంద్రన్, డైరెక్ట ర్లుగా ఎం. ప్రకాష్, ఎం.మురుగేష్ నాటార్, యం.క్రిష్ణన్, ఎం.శేఖర్ లను ఎన్నుకున్నారు.ఎన్నికల ప్రకారము ఎన్నికల అధికారి జి.పులైయ్య, ఎం.పలని సహాయమత్య పర్య వేక్షకులు, టీ.జయంతి పాల్గున్నారు. ఈ ఎన్నికల కాలపరిమితి 5 సంవత్సరా కొన సాగుతాయి అని తెలిపారు.

## తలకోనలో ఘనంగా నాలుగోవారం కార్తీక పూజలు

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానములో నాలుగవ కార్తీక సోమవారం ఘనంగా నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు, మహిళలు శ్రీ సిద్దేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసి స్వామి వారి అభిషేక పూజలు నిర్వహించారు. మహిళలు కేదారేశ్వర వ్రత గౌరీ నోములు నోముకున్నారు. అలాగే కోనేటి వద్ద దీపాలు వెలిగించారు. అన్నదాన సత్రం నందు రైల్వే కోడూరుకు చెందిన కె.సిద్దయ్య ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులు కు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు చైర్మన్ జె.సోమనాథ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి సి.రవీంద్ర రాజు పాలక మండలి సభ్యులు జి.రాజన్న, సిరివేలు రమేష్, ఎం.శశికళ, జి.రాజేశ్వరి, ఎన్.ఇందిరా, చెంగమ్మ, శోభా, కె.చలపతి, ఎం.ఈశ్వరయ్య, ఎక్స్ అఫిషియో ఎ.సత్య ప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు ఎ. శివ ప్రసన్న శర్మ తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థానం గోశాలకు విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం గోశాలకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ మిత్ర బృందం గోశాల అభివృద్ధికి 50,001 రూపాయలు చెక్కును అందజేశారు. ఇటీవల ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ నియామకం అయిన సందర్భంగా చిన్న నాటి మిత్రులు కలసి ఆత్మీయ సన్మానం కార్యక్రమం చేశారు.

## ఈ క్రాప్ట్ నమోదుపై అవగాహన: అగ్రికల్చర్ అసిస్టెంట్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం టిఎంవి కండ్రిగ గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఇ క్రాప్ నమోదు గురించి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ భాస్కర్ నాయక్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దోరయ్ రాజ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోయిండి. ఈశ్వర్ రెడ్డి, పెనుబాకు కృష్ణమనాయుడు, ముని శంకర్ రెడ్డి, లీలయ్య పానగల్, పెనుబాక, అరవకోత్తూరు, టిఎంవి కండ్రిగ, చుక్కల నిడిగల్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఫోటో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడి మొదట భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు వల్ల ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, బ్యాంకు రుణాలు, రైతు గిట్టుబాటు ధర మరియు ధాన్యం కొనుగోలు సమయంలో ఉపయోగ పడుతుంది అని, పై తెలిపిన గ్రామాల రైతులు పేర్లు రైతు సేవాకేంద్రం నందు నోటీసు బోర్డు నందు ప్రధర్సించామని తెలిపారు, అందులో ఏదేని పేర్లు, విస్తీర్ణం, ఆధార్ నెంబర్ వంటి తప్పిదాలు ఉంటే రేపు నెల 17 వరుకు అవకాశం ఉందని తెలిపారు.

## అయ్యప్ప భక్తులు శబరి యాత్ర



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలో రొంపిచెర్ల గ్రామపంచాయతీకి చెందిన 14 మంది ముత్యాలమ్మ గుడిలో అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో గురుస్వామి రోశయ్య స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించి సోమవారం అయ్యప్ప స్వామివారికి ఇరుముడి కట్టుకొని భక్తి శ్రద్దలతో శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం కోసం భక్తులు శబరి యాత్రకు బయలుదేరారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 313 అర్జీలు

**– ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. డిఆర్ఓ నరసింహులుతో పాటుస్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, రోజ్ మాండ్, సుధారాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. అర్జీలువారీగా రెవెన్యూ- 199, పంచాయతీ రాజ్ -12, హౌసింగ్ -4, సెర్ప్ -12, ఆర్టీసీ -1, రిజిస్ట్రేషన్ శాఖ -10, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 7, పౌర సరఫరాల శాఖ -5, పోలీస్ శాఖ -12 , విద్యుత్ శాఖ -5, ఆర్ అండ్ బి -3, రూరల్ డెవలప్మెంట్-3, ఫ్యామిలీ వెల్ఫేర్ -5, రవాణా శాఖ -2, సర్వే శాఖ- 9, ఎస్ వి మెడికల్ కాలేజ్ -1, ఎస్.సి కార్పొరేషన్ -1, పాఠశాల విద్య శాఖ - 4, ఉపాధి కల్పన మరియు శిక్షణ -1, కో ఆపరేటివ్ సొసైటీస్ - 2, సాంఘిక సంక్షేమ శాఖ - 2, నీటి వనరుల శాఖ- 4, ఐ సి డి ఎస్ - 1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్- 2, , కార్మిక శాఖ - 1, అటవీ శాఖ- 3, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్- 1, జాతీయ రహదారులు 1, ఎక్సైజ్ శాఖ - 1 మొత్తం 313 అర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

## చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుడు పవన్ కళ్యాణ్

**–అతడిని విమర్శించే అర్హత వైసిపి వాళ్లకు లేదు**

**–జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు**




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఎస్సీ,ఎస్టీ,గిరిజన ప్రాంతాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మహోన్నత వ్యక్తి జనసేన అధ్యక్షుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు స్పష్టం చేశారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ఓ మారుమూల గిరిజన గ్రామంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు విద్యుత్తు సౌకర్యం లేకపో వడం చూసి రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చలించిపోయార న్నారు. తక్షణం స్పందించి కార్తీక పౌర్ణమి రోజున 46 లక్షలు ఖర్చు చేసి 217 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి 17 కుటుంబాలలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని పేదలకు 400 మందికి చెప్పులను వితరణ చేశారు. గిరిజన గ్రామాలకు రోడ్లు వేయడం కానీ, ఉద్దానం కిడ్నీ బాధితులకు ఆరోగ్యపరంగా సహాయం చేయడం కానీ,వందల మంది కౌలు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున తన సొంత డబ్బులను ఇచ్చి ఆదుకున్న మహనీయుడు పవన్ కళ్యాణ్ అన్నారు.అదే వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు వరకు ఏనాడైనా ఒక్క మనిషికైనా పేద ప్రజ లకు సహాయం చేశాడా అని ప్రశ్నించారు. ఇవన్నీ పక్కనపెట్టి మాజీ జడ్జి జడ శ్రావణ్ కుమార్, వైసిపి అధికార ప్రతినిధి శ్యామల గొప్ప వ్యక్తి అయినటువంటి పవన్ కళ్యాణ్ ను అనవసరంగా విమర్శిస్తున్నారు. తాము పదిమంది సభ్యులతో కలిసిన బృందంతో రేపటి నుంచి వారానికి రెండు రోజులు ఎస్సీ, ఎస్టీ గిరిజన ప్రాంతాలలో తిరిగి అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకుని తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఇకనైనా జడ శ్రావణ్ కుమార్,శ్యామల తమ నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.మొదట మిమ్మల్ని మీ ఆలోచన విధానాన్ని మార్చుకుని పేద ప్రజలకు చేతనైన సహాయం చేయాలని హితవు పలికారు సమావేశంలో 44వ డివిజన్ ఇంచార్జ్ కె. విశ్వనాథ్, సాయి శివరాం, జస్వంత్,జగదీష్, రామ్ కుమార్ పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం పంపిణీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని లోతువాని గుంటలో ఆదివారం గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధమైన బాధితురాలు సుబ్బమ్మకు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం ఆయన స్థానిక టిడిపి నేతలతో కలిసి లోతు వానిగుంటలోని బాదితురాలు నివాసానికి చేరుకుని దగ్ధమైన పూరిల్లును పరిశీలించారు. అనంతరం తన వంతు సహాయంగా పదివేల రూపాయల నగదును అందజేశారు.గ్యాస్ సిలిండర్ పేలడంతో సుబ్బమ్మ ఇల్లు పూర్తిగా, పక్కనే ఉన్న రవణమ్మ పాక్షికంగా దగ్ధమవడాన్ని పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వినుకొండ ధనంజయ, కె.శ్రీనివాసులు, గుంటూరు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## కలతూరు గ్రామ ప్రజలకు సమాగ్రి పంపిణీ

**– బిజెపి నేత కోలా ఆనంద్**



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: కెవిబిపరం మండలం రాయల చెరువు నీటి ప్రవాహానికి అతలాకుతలమైన కళత్తూరు దళితవాడను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పరిశీలించి కాట్రపల్లి గ్రామస్తులతో కలిసి ప్రజలకు అవసరమైన ప్లేట్స్, గ్లాసులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నేత కోలా ఆనంద్ గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వపరంగా బాధితులకు అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శబరిమలైలో భక్తుల వనయాత్ర ప్రారంభం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన అయ్యప్ప భక్తులచే శబరిమలైలో సోమవారం ఉదయం వనయాత్ర ప్రారంభమైంది. ప్రతి ఏడాది నవంబర్ 17న శబరి మలై అయ్యప్ప స్వామి దేవాలయంకు ఎరుమేలి నుండి 46కిలోమీటర్లు, వండి పెరియార్ సత్రం నుండి 16కిలోమీటర్లు పెద్దపాదం నడిచే అయ్యప్ప భక్తులు దట్టమైన అడవులలో అయ్యప్పస్వామి శరణుఘోషతో మకర సంక్రాంతి వరకు అయ్యప్ప భక్తులు వనయాత్ర చేస్తూ ఉంటారు. సోమవారం వనయాత్రలో భాగంగా వండి పెరియార్ సత్రం నుండి ఉదయం మండలంలోని బసవరాజుకండ్రిగ గ్రామానికి చెందిన రమేష్ బాబు గురుస్వామి ఆధ్వర్యంలో వెళ్ళిన అయ్యప్ప భక్తులచే మొదటిగా శబరిమలై దేవాలయం అధికారులు, అటవీశాఖ అధికారుల పర్యవేక్షణలో వనయత్ర ప్రారంభించారు. ఈ ఏడాది వండి పెరియార్ సత్రం నుండి శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయంకు భక్తులతోకలిసి వెళ్ళిన రమేష్ బాబు గురుస్వామి తన బృందంతో మొదటిగా వనయాత్ర ప్రారంభం శుభప్రద దాయకమని పేర్కొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల తక్షణమే పరిష్కరించారని తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తాసిల్దార్‌కు 7 ఫిర్యాదులు వచ్చాయని దాంట్లో రెండు పరిష్కరించడం మిగిలిన ఐదు వారం లోపల పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డిటి లోకేష్ యాదవ్, ఆర్ ఎస్ డి టి స్వరూప రాణి, సర్వేర్ మార్కండేయులు, ఆర్ ఐ నరసింహులు వీఆర్వోలు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన టిడిపి నేతలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి అమ్మ వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని సోమవారం పద్మావతి అతిథి గృహంలో తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, టిడిపి తిరుపతి నగర అధ్యక్షులు ఒట్టికుంట చినబాబు, టిడిపి నగర్ మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ లు ఉన్నారు.

## కె.ప్రశాంతికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ పరిశోధన విద్యార్థిని కదిరిమంగళం ప్రశాంతికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఈమె "అన్ అడాప్టివ్ బిగ్ డేటా డ్రైవెన్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ సైబర్ అటాక్ డిటెక్షన్ విడ్ యూజర్ బిహేవియర్ అనలిటిక్స్ యూజింగ్ ఫెడరేటెడ్ లెర్నింగ్ మోడల్స్" అంశంపై ప్రొఫెసర్ కే.సాంధ్య రాణి, ప్రొఫెసర్ పీ.వెంకట కృష్ణ మార్గదర్శకత్వంలో పరిశోధన చేశారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## రాజుపల్లిలో స్వామిత్ర గ్రామసభ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వామిత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని రాజుపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామాల్లో గ్రామకంఠంలో ఉన్న ఇంటి స్థలాలకు కొలతలు వేసి ప్రాపర్టీ కార్డులు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.ప్రతి స్థలాన్ని సర్వేయర్, ఇంజనీరింగ్ సహాయకుల ద్వారా కొలతలు వేసి ఫారం 17 అందించడం జరిగిందన్నారు. ఫారం 17 లో నమోదు చేసిన కొలతలపై అభ్యంతరం ఉంటే ఫారం 18 నమోదు చేసుకోవాలని, అభ్యంతరములు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుంది ఎటువంటి అభ్యంతరం లేని తెలియని తర్వాత లబ్ధిదారునికి ప్రాపర్టీ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, సర్పంచ్ నర్మదా, నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, చందు, ప్రవీణ్, నారాయణ రెడ్డి, సర్వేయర్ సురేష్, ఇంజనీరింగ్ సహాయకుడు శ్రీకాంత్,సంక్షేమ సహాయకుడు గోపి సహాయకుడు, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి అరుణ గ్రామస్తుల పాల్గొన్నారు.



## టీడీపీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్‌కు సన్మానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్ , ప్రధాన కార్యదర్శి వి.రాజా ను తెలుగుదేశం పార్టీ నాయకులు వారిని దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రాజేంద్ర రెడ్డి, హేమంత్ రెడ్డి, సోమశేఖర్ యాదవ్, గంగాధరం, సోమశేఖర్, ధనంజయ రాజు, మద్దూరు సుబ్రమణ్యం, లక్ష్మణ రాజు, మునిరాజా, వెంకటేష్ తదితరులు.



## ఘనంగా కవి సమ్మేళనం



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు కవి సమ్మేళన కార్యక్రమం జరిగింది. కవి శివకుమార్ మాట్లాడుతూ కవి జ్ఞానాన్ని అక్షర సాహిత్యాన్ని కథలు కవిత్వాన్ని సమాజానికి అందిస్తూ సమాజ పురోగతికి తోడ్పడతాడని తెలిపారు. మరొక కవి శ్రీనివాస్ మాట్లాడుతూ కవులు తమకంటూ ఒక ప్రపంచాన్ని సృష్టించుకుని ఆ ప్రపంచంతో భవిష్యత్తు గురించి సందేశాన్ని ఇస్తారని జాగ్రత్తలు తెలుపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి హేమ కుమార్, పలమనే రచయితల సంఘం అధ్యక్షులు మాధవ రెడ్డి, యుగంధర్, పుర ప్రజలు కవులనుసత్కరించడం జరిగింది.

## శ్మశానానికి దారి లేక ఇక్కట్లు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని జగరాజు పల్లి పంచాయతీలో ప్రజలు స్మశానానికి దారి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి స్మశానానికి దారి సౌకర్యం ఉండేది. ఈ మార్గంలోనే స్మశానానికే కాకుండా పొలాల వద్దకు వెళ్లేందుకు మనుషులు, మేతకు వెళ్లే పశువులు రాకపోకలకు ఉపయోగకరంగా ఉండేది. ఇటీవల కాలంలో ఈ దారిని కొంతమంది ఆక్రమించుకోవడంతో స్మశానానికి దారి లేకుండా పోయింది. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన స్మశానానికి వెళ్ళే దారిని విడిపించి ప్రజల ఇబ్బందులు తీర్చవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.



## కుప్పం చేరుకొన్న కుంకి ఏనుగులు

**– ఏనుగుల బెడద ఎక్కువ కావడంతో ఏనుగులు తరలింపుకు కుప్పంకు తీసుకొచ్చిన అటవీ అధికారులు**





**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇటీవల కుప్పం ప్రాంతంలో ఏనుగుల దాడులు ఎక్కువ కావడంతో కుంకీ ఏనుగులు ( శిక్షణ ఇచ్చిన ఏనుగులు) లను మరలా కుప్పానికి తీసుకొచ్చారు. ఇదివరకు కుప్పంలోనే ఉన్న ఏనుగులను 5 నెలలు ముందు పలమనేరుకు తరలించారు. అక్కడ మరెంత శిక్షణ తీసుకొన్న జయంత్, వినాయకులు మరలా స్వస్థలం కుప్పానికి చేరుకొన్నాయి.కుప్పం అటవీ ప్రాంతంలో ఏనుగులు అలజడి ఎక్కువ కావడంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కుంకీలను కుప్పం తెప్పించారు. నడుమూరు అటవీ క్షేత్రంలో ఉంచి అక్కడ నుంచి ఏనుగుల డ్రైవర్‌కు వినియోగించనున్నారు. గత వారంలో కుప్పం మండలం కూర్మానపల్లి గ్రామానికి చెందిన కిట్టప్ప(70) ఒంటరి ఏనుగు దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే.. అక్కడితో ఆగకుండా ఏనుగులు పదేపదే కుప్పం ప్రాంతాల వైపు వస్తూ అటవీ సరిహద్దులలోని పంట పొలాలను ధ్వంసం చేయడం, ప్రాణాలు తీయడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటి నిరోధానికి అటవీ అధికారులు శిక్షణ ఇచ్చిన జయంత్, వినాయక లను కుప్పం తీసుకొచ్చారు. ఇంక పై ఈ రెండు శిక్షిత ఏనుగులను ఉపయోగించి తమిళనాడు వైపు నుంచి వచ్చే ఏనుగులను మళ్లీ అటే తమిళనాడు వైపు పంపే చర్యలు చేపట్టనున్నారు.



**ప్రాణ నష్టం జరుపుకుండా చూస్తాం:** కుప్పం అటవీ పరిధిలో ఓ రైతు ఏనుగుల దాడిలో చనిపోవడం కొంతమేర పంటల నష్టం జరిగింది. వీటి నిరోధానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అనంతపురం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆదేశాల మేరకు శిక్షణ ఇచ్చిన ఏనుగులు జయంత్, వినాయక లను కుప్పంకు తీసుకొచ్చినట్లు సబ్ డీఎఫ్ఓ సి. వేణుగోపాల్, కుప్పం రేంజర్ జయ శంకర్ లు చెప్పారు. ఇంక పై ఏనుగులు దాడుల జరిగే అవకాశాలు ఉంటే ముందుగా గుర్తించి ఈ శిక్షణ ఏనుగులు ద్వారా పంట నష్టం, ప్రాణనష్టం జరగకుండా ఏనుగులను అటు నుంచి అటే అడవుల లోపలికి పంపించే చర్యలు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సబ్ డీఎఫ్ఓ సి. వేణుగోపాల్, కుప్పం ఎఫ్ఆర్ఓ జయశంకర్, డిఆర్ఓ షమీర్ బాషా, ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక మాస పూజ మహోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి, శ్రీపద్మావతి ప్రార్థన మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం సూచనల మేరకు చిన్నగుంట మహిళలతో కార్తీక మాస పూజ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 400 మంది మహిళలు ఉపవాస దీక్షతో ఉసిరి దీపాలను వెలిగించి, సామూహిక దీపారాధన చేసి తమ శక్తి, ముక్తి హరినామస్మరణతో వేద మంత్రాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం హాజరై లోకం కోసం మహిళలందరూ సామూహికంగా కార్తీకమాసంలో శివారాధన ప్రత్యేకమైనదన్నారు. ఇంతటి మహిమాన్వితమైన కార్తీకమాసాన్ని భక్తిశ్రద్ధలతో హరిహర నాధులను ఆరాధిస్తూ నియమ నిష్ఫలితాలతో ఉపవాసాలు, నది స్నానాలు, దీపారాధన, దానధర్మాలు చేస్తూ సకల భోగభాగ్యాలు అనుభవించి జన్మహైత్యాన్ని పొందవచ్చునని తెలియజేశారు. అనంతరం చేతి కర్రలు, దుప్పట్లు, బియ్యం, వినికిడి పరికరాలు పంపిణీ చేశారు. పూజలో పాల్గొన్న మహిళలకు పూజానంతరం కంకణాలు, ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది నాగేశ్వర్, వాణి, కవిత, మంజుల, నాగరాజు, నాగవేణితో పాటు మునిరత్నమ్మ, శంకుంతలమ్మ, లక్ష్మిదేవి మహిళలు పాల్గొన్నారు.



## హాస్టల్ సీట్లు లేకుంటే అడ్మిషన్లు మాకు వద్దు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీడబ్ల్యూ, ఎస్వీ ఆర్ట్స్, ఎస్జీఎస్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలల్లో సోమవారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లకు అనుమతినిస్తూ ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. కానీ టీటీడీ అధికారులు మాత్రం స్పాట్ అడ్మిషన్లలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించలేమని బహిరంగంగా ప్రకటన విడుదల చేశారు. సోమవారం స్పాట్ అడ్మిషన్ల కోసం టీటీడీ డిగ్రీ కళాశాలలకు విచ్చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు. రాయలసీమలో పలు జిల్లా నుంచి సుదూర ప్రాంతాల నుంచి స్పాట్ అడ్మిషన్ల కోసం ఎంతో ఆశతో వచ్చామని, కానీ ఇక్కడ అధికారులు కళాశాల సీట్లు మాత్రమే ఇస్తామని, హాస్టల్ వసతి కల్పించలేమని తేల్చి చెబుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. హాస్టల్ వసతి కల్పించకపోతే తమకు కళాశాల ప్రవేశాలు అవసరం లేదని వందలాది మంది విద్యార్థులు సోమవారం వెనుదిరిగి వెళ్లిపోయారు.

**200 సీట్ల వసతి కల్పించమని విన్నవించినా పట్టించుకోని టీటీడీ**

టీటీడీ విద్యాసంస్థల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పటికే పలు కోర్సులలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిండంలో అధికారులు విఫలమయ్యారు. ఈ విషయంపై ఇప్పటికే ప్రిన్సిపాళ్లు టీటీడీ విద్యాశాఖకు విన్నవించారు. కానీ ఇప్పటి వరకు హాస్టల్ సీట్ల పెంపుపై నిర్ణయం తీసుకోకపోవడంతో చాలా మంది విద్యార్థులు కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు ఆసక్తి చూపడంలేదు. అలాగే కన్వీనర్ కోటాలో సైతం సీట్లు పొందిన వందలాది మంది విద్యార్థులకు హాస్టల్ సీట్లు దక్కకపోవడంతో టీసీలు తీసుకుని వెళ్లిపోయేందుకు సమాయత్తమవుతున్నట్లు సమాచారం. టీటీడీ అధికారులు స్పందించకపోతే టీటీడీ డిగ్రీ కళాశాలల భవితవ్యం అగమ్య గోచరమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నో పార్కింగ్‌లో ద్విచక్ర వాహనాలు

**రేణిగుంట మేజర్‌న్యూస్:** రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో ప్రయాణికుల, రైల్వేలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ద్విచక్ర వాహనాలకు గొలుసులతో దర్శనమిచ్చాయి. ఈ ఘటనతో పలువురు ద్విచక్ర వాహనదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబ సభ్యులను రైల్వే స్టేషన్లో సాగనంపి వచ్చే లోపల ఇలా గొలుసులతో వేయటం ఏమిటని అసలు ఎవరు వేశారు తెలియక దిక్కుతోచని పరిస్థితులు వాహనదారులు అవేదన చెందుతున్నారు.



# ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్రనామార్చన, నిత్య అర్చన జరిపారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. అనంతరం ఈఓ శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు. ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ సోమవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. మాడవీధుల్లో ఉండే ప్రతిభక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమీ తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి వాహన సేవలోపాల్గొని, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. శుక్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈఓ కోరారు. ఇదిలా ఉండగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈఓ హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి.శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.











## వైభవంగా కార్తీక వనభోజనాలు

### భజనలు సంకీర్తనలతో అలరించిన కళాకారులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి వాసుదేవ భజన మండలి, నగర సంకీర్తన మండలి ఆధ్వర్యంలో రామాపురం సమీపంలోని మామిడి తోటలో కార్తీక వనభోజనాలు భక్తి భరితంగా, ఆనందోత్సాహాలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు సంప్రదాయ విధానంలో నెల్లి చెట్టుకు పూజలు చేసి, గోపూజను శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. ఈ వనభోజనాల్లో దాదాపు 400 మంది కళాకారులు భక్తులు పాల్గొని, ఆటపాటలు, భజనలు, సంకీర్తనలతో కార్యక్రమాన్ని ఆహ్లాదభరితంగా మార్చారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పిల్లలు, మహిళలు, యువతుల ఉత్సాహం సందడి వాతావరణాన్ని నెలకొంది. అనంతరం అందరూ కలిసి నెల్లి చెట్టుకింద పసందైన భోజనాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు భక్తులందరికీ రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ధన్యవాదాలను తెలియజేశారు. ఇందులో నగర సంకీర్తన మండలి వాసుదేవ భజన మండలి సభ్యులు వాసుదేవరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, అన్నూరు మునిరత్న ఆచారి, భాస్కర్, సుభద్ర, జయలక్ష్మి, లలిత, అరుణ, కుమారి, అరుణ, కుమారి, జయలక్ష్మి, లలిత పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వరుడు స్వామి దేవస్థానంలో అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కార్తికమాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అనుబంధం శ్రీఅర్ధనారీశ్వర ఆలయంలో చాముండేశ్వరి దేవాంగులు సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తలు మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చల్ల జయరామయ్య, చల్ల చిన్నయ్య, పడల శేషు, చల్ల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు శ్రీవారి సురేష్, బాల, సుధీర్, ప్రసాద్, చాముండేశ్వరి దేవాంగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## చిన్నశేష వాహనంపై వాసుదేవుడు అలంకారంలో

# పద్మావతి అమ్మవారి అభయం





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల మొదటిరోజైన సోమవారం రాత్రి శ్రీపద్మావతి అమ్మవారు పరమవాసుదేవుడు అలంకారంలో చిన్నశేషవాహనంపై అభయమిచ్చారు. మొదటి వాహనం చిన్నశేషుడు. చిన్నశేష వాహనంపై అమ్మవారు జీవకోటిని ఉద్ధరించే లోకమాతగా దర్శనమిస్తారు. శేషభూతమైన ఈప్రపంచం సిరులతల్లి రక్షణలో సుఖాన్ని పొందుతోంది. ఈ వాహనంపై అమ్మవారి దర్శనం వల్ల యోగసిద్ధి చేకూరుతుందని భక్తుల విశ్వాసం. వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, జేఈఓ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీ కృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

















ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## చంద్రబాబు, లోకేష్ కృషి ఫలితమే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు..

**–వైసీపీ చరిత్ర మొత్తం హత్యా రాజకీయాలే.. టిడిపి నేతల మండిపాటు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ల కృషి ఫలితమే.. విశాఖపట్నంలో జరిగిన సిఐఐ సదస్సులో మన రాష్ట్రానికి వచ్చిన 13 లక్షల కోట్ల పెట్టుబడులకు కారణమని టిడిపి సీనియర్ నేత,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్,ఎమ్మెల్సీ డాక్టర్ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, సూళ్లూరుపేట,గూడూరు ఎమ్మెల్యేలు నెలవల విజయశ్రీ,పాశం సునీల్ కుమార్,రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మలు తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ..గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక రూపాయి కూడా పెట్టుబడులు రాలేదని,ప్రస్తుత ఎన్డీఏ కూటమి 16 నెలల పాలనలో 20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం జరిగిందన్నారు.రాబోవు రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి కంపెనీలు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండడంవల్ల ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్తోంది అన్నారు. చంద్రబాబు పనితీరు వల్లే ప్రతినెల ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, సామాజిక పెన్షన్లు ఇచ్చారన్నారు. అభివృద్ధి, సంక్షేమం,పరిశ్రమల ఏర్పాటు, తద్వారా యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రపంచం లోని అగ్ర దేశమైన అమెరికాలో ఉన్నటువంటి గూగుల్ సంస్థ తన రెండవ బ్రాంచ్ ను 1లక్ష 31 వేల కోట్ల పెట్టుబడులతో దేశంలో ఎక్కడా ఏర్పాటు చేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేశారు అంటే కేవలం చంద్రబాబు పైన ఉన్న నమ్మకం మాత్రమే అని స్పష్టం చేశారు. పరకామణి చోరీ విషయంలో ఫిర్యాదుదారుడైన టీటీడీ పూర్వపు ఏవీఎస్ఓ సతీష్ కుమార్ హత్యకు గురికావడం బాధాకరమన్నారు. ఇది హత్య అని రాష్ట్రం మొత్తం తెలిసినా టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి మాత్రం ప్రభుత్వ ఒత్తిడికి, అలాగే సిఐడి అధికారుల వేధింపుల కారణంతోనే అతను ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు, లోకేష్ లపై నమ్మకంతో తిరిగి వచ్చి వేలాదికోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడం వారి పనితీరుకు నిదర్శనమని కొనియాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలన,ప్రస్తుత 16 నెలల కూటమి పాలనపై బహిరంగ చర్చకు జగన్మోహన్ రెడ్డి, వైసిపి నేతలందరూ రావాలని సవాల్ విసిరారు.



## వృద్ధులకు చట్టాలపై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లా 12 వ అదనపు జిల్లా జడ్జి ఆదేశాలు మేరకు పట్నంలోని భరద్వాజ తీర్థం నందు కంచి కామకోటి వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ , న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీ,కోర్ట్ సిబ్బంది, ఆశ్రమ వృదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు అందించారు. అనంతరం ఆశ్రమంను పరిశీలించారు, అక్కడున్న అధికారులను వారి సంరక్షణ సంబంధించిన వివరాలను తెలుసుకొని, తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కృష్ణ ప్రియా మాట్లాడుతూ వృద్ధులకు సంబంధించిన పెన్షన్లు, ఉచిత న్యాయం మొదలైన అంశాలు గురించి అవగాహనా కల్పించారు. మీకు ఏ సమస్య వున్నా అర్జీ రూపంలో తెలిపినచొ పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు. న్యాయ సలహాలకు 15100 సంప్రదించాలని కోరారు.

## బడుగు బలహీన వర్గాలపై దాడులకు వ్యతిరేకిస్తూ నిరసన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లాలో దళిత, గిరిజన, మైనార్టీలపై కొనసాగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ జన గణనలో కుల గణన చేపట్టాలని సామాజిక న్యాయం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 18, 11, 25 మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీకాళహస్తి అంబద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని సిపిఐ నాయకులు ఎం శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు కచ్చితంగా పాల్గొనాలని కోరారు.

## మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడుగా కెళవాతి సుబ్రమణ్యం




**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మాల మహానాడు రాష్ట్ర మహాసభలు మదనపల్లి పట్టణంలోని సి యస్ ఐ ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, రాయలసీమ కమిటీ ఎన్నుకున్నారు. మండలం కెళవాతి గ్రామానికి చెందిన సుబ్రమణ్యం మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు గాను, శివయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండల అధ్యక్షుడు మంజునాథ్,తిప్పన్న, రామచంద్ర, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలను యువతకు నేర్పడమే ముఖ్య ఉద్దేశం : వ్యవస్థాపకులు డాక్టర్ గంప నాగేశ్వరరావు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** భారతదేశాన్ని అభివృద్ధి దిశగా మార్చేందుకు నైపుణ్యాలను యువతకు నేర్పడమే ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ముఖ్య ఉద్దేశమని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు డాక్టర్ గంప నాగేశ్వరరావు తెలియజేశారు. 17వ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అకాడమీ సోమవారం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ ప్రెసిడెంట్ మాధవి పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను, నేషనల్ బోర్డ్ మెంబర్స్ విఐపి సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాలను నుంచి ప్రెసిడెంట్లు, రీజనల్ ప్రెసిడెంట్లు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్లు, క్లబ్ ప్రెసిడెంట్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు డాక్టర్ గంప నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన తన అమూల్యమైన సందేశాన్ని తెలియజేసి ప్రెసిడెంట్ల, రీజనల్ ప్రెసిడెంట్లను అభినందించారు. ప్రెసిడెంట్ అకాడమీలో తన విజన్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో నమ్మకం ఉంచి అందరూ ప్రెసిడెంట్లు రీజనల్ ప్రెసిడెంట్లు వైస్ ప్రెసిడెంట్లు నేషనల్ బోర్డ్ మెంబర్లు హాజరయ్యి వీఐపీ మెంబర్లుగా కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా రీజనల్ ప్రెసిడెంట్ తహసూనిసా బేగం వీఐపీ మెడల్ ప్రశంస సర్టిఫికెట్లు ముఖ్య అతిథులచే అందుకున్నారు. అలాగే తిరుపతి రీజియన్ 19కి సంబంధించిన లక్ష్మీ ప్రసన్న, మునీంద్రా, స్టార్ ప్రెసిడెంట్ గా ఎన్నికలు అవార్డులను పొందారు. తిరుపతికి చెందిన రీజనల్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం రీజియన్ 19 తిరుపతి ప్రెసిడెంట్లు మునీంద్ర, లక్ష్మీ ప్రసన్న, అనిత, ప్రసాద్, కుమార్ పిఎన్, సునీల్ కుమార్ నాయక్, ధనుంజయ పాల్గొన్నారు.

## మా స్థలాల జోలికి వస్తే..చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**– బాధితురాలు జ్యోతీశ్వరి హెచ్చరిక**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** స్థానిక ఎంఆర్.పల్లి న్యూ బాలాజీ కాలనీ,సర్వే నెంబర్ 303/1 లోని మూడు సెంట్లు కలిగిన రెండు స్థలాల జోలికి సంబంధం లేని వ్యక్తులు వస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని స్థల యజమాని జ్యోతీశ్వరి సోమవారం ఒక ప్రకటనలో భాగంగా హెచ్చరించారు.ఎంఆర్.పల్లి స్మశాన స్థలాన్ని డిప్యూటీ మేయర్ ఆర్సి. మునికృష్ణ ఆక్రమించుకుంటున్నారని వైసీపీ నాయకుడు శేఖర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదన్నారు.తమ కోడలు తల్లి గారైన సిహెచ్ వి.నాగరత్న,భాస్కర్ నాయుడుల పేరుతో మూడు సెంట్లు కలిగిన రెండు స్థలాలు తమవేనని రెవెన్యూ మున్సిపల్ అధికారులు రికార్డులు పరిశీలించి చెబుతున్నప్పటికీ... కొందరు వినడం లేదన్నారు. తాము నిర్మాణాలు చేపడుతుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు.తమ కుటుంబ సభ్యులు 1986లో ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసి తుడా అప్రూవల్ తీసుకున్నట్టు తెలిపారు. కొన్ని కారణాలవల్ల ఇల్లు నిర్మించడంలో ఆలస్యమైందని ఇప్పుడు గదిని నిర్మించుకుంటే సంబంధం లేని వ్యక్తులు దౌర్జన్యంగా వచ్చి అక్కడ పని చేస్తున్న కూలీలను బెదిరించి తరిమేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తాము భవన నిర్మాణం కోసం తవ్విన పునాదులను వారు పూడ్చివేసి అక్కడ రెండు శవాలను పాతి పెట్టారని అన్నారు.తమ స్థలం పక్కన 20 అడుగుల రోడ్డు ఉందని,నిత్యం జనసంచారం ఉండే ప్రదేశంలో అక్రమంగా వచ్చి శవాలను పూడ్చి పెట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు.వారికి సంబంధంలేని ప్రైవేటు ఆస్తులలో జోక్యం చేసుకోవడానికి వారికి ఏ హక్కు ఉందని ప్రశ్నించారు. ఈ స్థల వివాదంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి పత్రాలు వచ్చేంతవరకు అక్రమంగా తమ స్థలంలో ఎవరు ప్రవేశించినా శిక్షార్హులవుతారని ఆమె స్పష్టం చేశారు.

## సతీష్ కుమార్ హత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**–కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి అధ్యక్షుడు రవికుమార్**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** టీటీడీ పరకామణి కేసులో విచారణకు తిరుపతికి వస్తున్న టీటీడీ పూర్వపు ఏవీఎస్ఓ సతీష్ కుమార్ ను అత్యంత కిరాతకంగా హత్య చేసిన దోషులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి అధ్యక్షుడు పొన్నాల రవికుమార్, వెంకటగిరి జనసేన ఇన్చార్జ్,ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేష్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్క్లబ్ నందు జరిగిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ..2023లో టిటిడిలో ఏవీఎస్ఓ గా పని చేస్తున్న సతీష్ కుమార్ పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి విదేశీ కరెన్సీని చోరీ చేస్తున్న సమయంలో అతడిని పట్టుకుని తిరుమల వన్ టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఆ కేసు విషయంలో అప్పటి వైసిపి ప్రభుత్వం లోని చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో లోక్ అదాలత్ లో 14 కోట్లు టీటీడీకి రవికుమార్ ఆస్తులను రాయించి రాజీ చేయించారన్నారు.ఈ విషయంపై జర్నలిస్టు మాచర్ల శ్రీనివాసులు హైకోర్టు నందు రిట్ పిటిషన్ వేయగా,హైకోర్టు ధర్మాసనం సుమోటోగా స్వీకరించి ఈ కేసును దర్యాప్తు చేసి సమగ్ర విచారణ అందజేయాలని సిబిసిఐడికి అప్పగించారన్నారు. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీన సిఐడి ఆదేశాల మేరకు సతీష్ కుమార్ తిరుపతికి విచారణ మొత్తం వచ్చారని,తిరిగి 14వ తేదీ మరొక విచారణకు రావాలన్నప్పుడు సతీష్ కుమార్ 13వ తేదీ రాత్రి 11:52 నిమిషాలకు గుంతకల్లు రైల్వే స్టేషన్లో రైలు ఎక్కి తిరుపతికి వస్తున్నారు. 14వ తేదీ ఉదయం 10:30 గంట ప్రాంతంలో అతని శవం తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే స్టేషన్ కు దగ్గర్లో రైల్వే ట్రాక్ పక్కన పడుండటాన్ని రైల్వే సిబ్బంది చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు.అయితే ఈ విషయంపై సమాజానికి తెలియక ముందే తొందరపడి ఒక కోయిల ముందే కూసింది అన్న చందంగా మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రభుత్వ ఒత్తిడి,సిఐడి అధికారుల ఒత్తిడి తట్టుకోలేక సతీష్ కుమార్ బలవన్మరణానికి పాల్పడ్డాడని ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు.అసలు సతీష్ కుమార్‌ది ఆత్మహత్య అని భూమనకు ఎలా తెలుసన్నారు. నిజంగా సతీష్ కుమార్ ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకోవాలంటే అతని ఇంటిలోనే చేసుకోవచ్చు. ఇది ముమ్మాటికి హత్య అని స్పష్టం చేశారు. ఎక్కడ సతీష్ కుమార్ పరకామణి చోరీ విషయంలో నోరు విప్పితే తమ బాగోతం మొత్తం బయటపడుతుందనే ఆలోచనతో ప్రత్యర్థులు అతన్ని తుది ముట్టించారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ కేసును సిబిఐ లేదా సిబిసిఐడి కి అప్పగించి నిష్పక్షపాతమైన న్యాయ విచారణ జరిపి తమ శాలివాహన కుటుంబ సభ్యుడైన సతీష్ కుమారులు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని శాలివాహన కులస్తులందరిని కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. సమావేశంలో ధరణికోట లక్ష్మయ్య, రూపేష్ బాబు, కే.వెంకటయ్య, రత్నం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్య వల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి అభిషేక పూజలు, అన్నదాన కార్యక్రమం, ప్రదోష పూజ అతి వైభవంగా జరిగినది. ఉత్సవమూర్తులను ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయడం జరిగినది. ఉభయ దాతలు నగిరి వాసు, నగిరి సాయి సుస్మిత, బండారు ప్రసన్న, శ్వేతా రాజేష్, మనోజ్, సుమశ్రీ శివరాం, లతా పితాంబరం రెడ్డి, లలితమ్మ, శంకర్ యాదవ్, విరాళ దాతలు, భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి రాజు, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, ఉప కోశాధికారి ప్రసాద్ యాదవ్, సుబ్బరాయల్ యాదవ్, బాబు రెడ్డి, రమేష్ రెడ్డి, మునస్వామి, పూజారులు రవిచంద్రన్, సుమన్ పాల్గొన్నారు.



## రూ.5లక్షల ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** దేశంలో కోటి మందికి పైగా కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తున్న ఏకైక రాజకీయ పార్టీగా టీడీపీ చరిత్ర సృష్టించిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.కుప్పం మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన రాజా మృతి చెందడం బాధాకరమన్నారు.టీడీపీ సభ్యత్వం తీసుకుని మృతి చెందిన రాజా కుటుంబానికి పార్టీ తరపున రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ మరియు స్థానిక నాయకులు అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యయ నిర్వహణ కార్యదర్శి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, కడ అడ్వైజరీ కమిటీ సభ్యులు రామచంద్రన్ , క్లస్టర్ ఇంచార్జ్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీని కలసిన తిరుపతి టీడీపీ శ్రేణులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ, 4వ జోన్ టిడిపి ఇన్చార్జ్ దీపక్ రెడ్డిని టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో సోమవారం తిరుపతి నియోజకవర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు కలిశారు. దీపక్ రెడ్డిని కలిసిన వారిలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి నగరపాలక డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి నగర అధ్యక్షులు ఒట్టికుంట చినబాబు, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం దీపక్ రెడ్డి తిరుపతి లో జరిగిన వార్డు, డివిజన్ క్లస్టర్ ఇన్చార్జిలతో ఆయన సమావేశం అయ్యారు.



## శివయ్య సేవలో ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకృష్ణ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఐటీడీపి రాష్ట్ర ప్రధన కార్యదర్శి దేవ భక్తుని శివ కృష్ణా జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామీ దర్శనార్థం విచ్చేశారు, వారికి తిరుపతి పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు యాచేంద్ర, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు ఖాదర్, పవన్ వీరికి దర్శనం ఏర్పాట్లు చేశారు, దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి శ్రీకాళహస్తీశ్వర స్వామీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## కన్నుల పండుగగా లక్షదీ దీపోత్సవం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని కోనేటి వద్ద హిందూ జాగరణ సమితి ఆధ్వర్యం లో సోమవారం సాయంత్రం కార్తిక మాసం ఆఖరి సోమవారంలో భాగంగా లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ, మండల నలు మూలల నుండి మహిళా భక్తులు విచ్చేసి దీపాలను వెలిగించారు.

## నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 29 వినతులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 29 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, ఎనిమిది మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారి లు కమిషనర్ ను కోరారు. కాగా వర్షాల సమయంలో అత్తూరు డాబా ఎదురుగా రోడ్డు పై నిలిచినా నీటిని తమ పొలంలోకి మళ్ళిస్తున్నారని, ఈ ఇబ్బందిని తొలగించాలని, న్యూ బాలాజీ కాలనీలో అనుమతులు లేకుండా చేస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని, మెప్మా నిర్వహిస్తిన్నా పొదుపు సంఘాల పుస్తకాలు కొనుగోలు, సభ్యత్వాల రుసుముకు రిసిప్ట్ ఇవ్వకుండా అవినీతికి పాల్పడుతున్నారు చర్యలు తీసుకోవాలని, సుభాష్ నగర్ నందు సిసి రోడ్లు, కాలువలు వేయాలని, అశోక్ నగర్ గంగమ్మ గుడి వద్ద త్రాగునీటిలో మురుగు నీరు కలుస్తున్నాయి అరికట్టాలని, అక్కారంపల్లి మునిసిపల్ స్కూల్ నందు బోరు మోటార్ మరమ్మతులు చేయించాలని, భూగర్భ డ్రైనేజి లీకేజి లను అరికట్టాలని, వివి మహల్ రోడ్డు డివైడర్ల మధ్య ఖాళీ స్థలం ఫిల్ చేయాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



## క్యాన్సర్ జాతీయ సదస్సులో స్విమ్స్ వైద్య విద్యార్థులకు బహుమతులు

### అభినందించిన స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ ఆధ్వర్యంలో తిరుపతిలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్లో నవంబరు 15, 16వ తేదీల్లో రెండు రోజుల పాటు 16వ వార్షిక నేషనల్ లంగ్ క్యాన్సర్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ జాతీయ సదస్సులో స్విమ్స్ మెడికల్ అంకాలజీ విభాగం పిజి వైద్య విద్యార్థులు రెండు బహుమతులు సాదించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. జాతీయ సదస్సులో పేపర్ ప్రజంటేషన్ విభాగంలో డాక్టర్ నితిన్ ఇనగంటి ద్వితీయ బహుమతి, అలాగే, క్విజ్ పోటీలో డాక్టర్ భవిత దుగ్గిని ద్వితీయ బహుమతి పొందారు. స్విమ్స్ మెడికల్ అంకాలజి విభాగాధిపతి డాక్టర్ భార్గవి ఆధ్వర్యంలో పిజి వైద్య విద్యార్థులు సోమవారం స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్‌ని కలిశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి బహుమతులు పొందిన మెడికల్ అంకాలజి విభాగం పిజి వైద్య విద్యార్థులను అభినందించారు.



## త్వరలో కుప్పంలో ముఖ్యమంత్రి పర్యటన


**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలో పర్యటించనున్నారు. డిసెంబర్లో సీఎం వస్తారని.. అధికారులు సిద్ధంగా ఉండాలని కడా పీడీ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే ద్వారా వచ్చే అర్జీలతో పాటు జననాయకుడు కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన నాయకుడు అర్జీలపై ఈనెలాఖరున అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని కడ పిడి వికాస్ మర్మత్ చెప్పారు.

## గ్రామ సేవా సమితికి కుర్చీలు వితరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలో గల ఫస్ట్ క్లాస్ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్కు శివాడి గ్రామసేవా సమితి ఆధ్వర్యంలో కుర్చీలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్ చేతుల మీదుగా వితరణ అందించినట్లు సేవాసమితి అధ్యక్ష, కార్య దర్శులు, రామ్మూర్తి, ధనంజయ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద, నిరుపేదలకు అందిస్తున్న సేవల్లో భాగంగా పలమనేర్ బార్ అసోసియేషన్కు కుర్చీలు ఇవ్వాలనే సంకల్పాన్ని నెరవేర్చమన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో పలమనేరు నియోజకవర్గంలో ఉన్న ప్రాంతాలకు తమ సేవలు విస్తరించి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజనులకు ఏ వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారో అధ్యాయనం చేసి వారి ద్వారానే తెలుసుకొని మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద మహిళలను గుర్తించి మా సంస్థ ద్వారా చేతి వృత్తులు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించి వాటి ద్వారా వారి జీవనోపాదులు మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఇప్పటికే తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించామని భవిష్యత్తులో తమ కార్యచరణను రూపొందించుకొని ప్రజలకు సేవలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ .భాస్కర్ మాట్లాడుతూ గ్రామ సేవా సమితి తమ బార్ అసోసియేషన్ చేస్తున్న సేవలను గుర్తించి కుర్చీలు విరాళంగా ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సేవ సమితి అధ్యక్షులు రామ్మూర్తికి శాలువ కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, స్టోర్స్ కార్యదర్శి రంజిత్‌షా, మహిళా కార్యదర్శి మహేశ్వరి, న్యాయవాదులు రాజారెడ్డి, లక్ష్మణరెడ్డి, మహమ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.








## చిన్నశేష వాహనంపై వాసుదేవుడు అలంకారంలో

# శ్రీ పద్మావతి అమ్మవారి అభయం



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల మొదటిరోజైన సోమవారం రాత్రి శ్రీ పద్మావతి అమ్మవారు పరమ వాసుదేవుడు అలంకారంలో చిన్నశేషవాహనంపై అభయమిచ్చారు.













## శుక్రవారపు తోటలో పుష్ప ప్రదర్శన దృశ్యాలు









# మామిడి రైతులను ఆదుకోండి

**ఏపి సీఎం చంద్రబాబు రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారు**

**జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పల్ప్ పరిశ్రమల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా**

**మామిడి పండ్ల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎంపీ దగ్గుమళ్ళ**

**జిల్లాలో మామిడి రైతులకు సబ్సిడీని అందించిన రాష్ట్ర ప్రభుత్వం**

**బ్యాంకు ఖాతాలో 147 కోట్ల రూపాయల జమ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మామిడి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మామిడి పండ్ల పరిశ్రమల యజమానులకు సూచించారు. మామిడి రైతులకు చెల్లించవలసిన బకాయిల విషయంలో అలసత్వం వద్దన్నారాయన. చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగిన మామిడి పండ్ల పరిశ్రమల యజమానుల సమీక్షా సమావేశానికి చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ హాజరైయ్యారు. మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. కేజి మామిడికి రూ.4మద్దతు ధర ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలో మామిడి పంటను పండించిన రైతులకు ప్రభుత్వం 4 రూపాయలు సబ్సిడీ మేర 183 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో పరిస్థితులను వ్యవసాయ శాఖ మంత్రి పర్యవేక్షించగా, క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ రైతులతో పలు దఫాలుగా చర్చలు జరిపారన్నారు. తాను కూడా జిల్లా యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నానన్నారు. గతంలో మామిడి పంట దిగుబడి అధికంగా ఉండడంతో డిమాండ్ తగ్గి రైతులకు ఆశించిన ధర రాలేదన్నారు. ధరలేని కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో గిట్టుబాటు ధరగా రాష్ట్ర ప్రభుత్వం కేజి మామిడికి రూ.4 మద్దతు ధర ప్రకటించగా,ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందుకు చిత్తూరు జిల్లాలోని రైతులకు 31,929 మంది రైతులకు కే.జి మామిడికి రూ.4 సబ్సిడీ చొప్పున మొత్తం రూ.146.84కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల క్షేమాన్ని గుర్తుంచుకుని, వారి పట్ల ధాతృత్వంతో ధరలు చెల్లించాలన్నారు. ప్రోత్సాహకాలు, వసతులు కల్పించి పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం శర వేగంగా ముందడుగు వేస్తున్నదన్నారు. జిల్లాలో గుజ్జు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, విద్యుత్ ఛార్జీ సమస్యలు, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన మద్ధతు ధర విషయంలో నిర్ణీత సమయంను నిర్దేశించుకుని ముందుకు వెళ్ళాల్సిందిగా మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యంకు సూచించారు. చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ గుజ్జు పరిశ్రమ రైతుల ఉత్పత్తులపై ఆధారపడి ఉందని, రైతులు సైతం పరిశ్రమలపై ఆధారపడి ఉన్నారన్నారు. గుజ్జు పరిశ్రమలు, మామిడి రైతులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మామిడి రైతుల ఇబ్బందుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రూ.4సబ్సిడీ ప్రకటించి. పరిశ్రమల నుంచి ఎంత ధర రైతులకు పరిశ్రమ యజమానులు చెల్లిస్తారో.. సమగ్రంగా వివరణ ఇవ్వాలని పల్ప్ పరిశ్రమల ప్రతినిధులను ఆయన కోరారు. రైతు కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ధరలు సూచించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో 2.40 లక్షల మెట్రిక్‌ల మామిడిని జూన్, జూలై మాసాలలో రైతుల నుండి గుజ్జు పరిశ్రమలకు సమీకరించడం జరిగిందన్నారు. జూలై నెల మధ్యలో మామిడి మార్కెట్‌లో ధర పెరిగి రైతులకు మంచి ధరలు వచ్చాయన్నారు. జిల్లాలో కొన్ని గుజ్జు పరిశ్రమలు రైతులకు చెల్లిస్తున్న మద్ధతు ధరలు తమిళనాడు కృష్ణగిరిలో చెల్లిస్తున్న దానికంటే తక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. మద్ధతు ధర విషయంలో గుజ్జు పరిశ్రమలు, రైతులు పరస్పర సహకారంతో మాత్రమే అభివృద్ధి చెందాలన్నారు. పల్ప్ పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ యూరోపియన్ దేశాలలో దిగుమతి సుంకాలు ఎక్కువ అవ్వడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని నిస్సహాయత వ్యక్తం చేశారు. మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జిఎస్టిని తగ్గించాలి, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతినిధులు వివరించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి, పల్ప్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉద్యమ స్ఫూర్తితో కోటి సంతకాలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమస్ఫూర్తితో కొనసాగుతోంది. లక్ష్యానికి మించి సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతుంది. గ్రామాలు, వార్డుల్లో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రజల మద్దతు కూడగడుతున్నారు. ఈ మేరకు మండలంలోని సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ ఆదేశాలు మేరకు వైసీపీ మండల కళాకారుల విభాగం అధ్యక్షులు అట్ల కృష్ణయ్య ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రవేటీకరణను ప్రజలకు వివరిస్తూ సంతకాలు సేకరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణకు ప్రజాదారణ ఎంతో విశిష్ట లభించిందన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేట్ పరం చేస్తే ప్రజలకు తీవ్రమైన నష్టాలు కలుగుతాయని ప్రజలకు వివరించారు.పేద మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యను పొందే అవకాశం కోల్పోతారన్నారు. ఆసుపత్రిలో చికిత్స ఖరీదు గా మారి సాధారణ ప్రజలకు వైద్యం అందకపోవచ్చని తెలిపారు.పల్లె ప్రజలకు ఆరోగ్య సేవలు దూరమవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ వైద్య సిబ్బందికి ఉద్యోగ భద్రత దెబ్బతింతుందని తెలిపారు. అంతేకాక ప్రజారోగ్యంపై ప్రభుత్వ నియంత్రణ తగ్గిపోవడం వల్ల సమాజం మొత్తానికి నష్టం కలుగుతుందన్నారు. అందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్ఎఫ్ఐ 25వరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎస్వీయూ పరిపాలనా భవనం ఎదుట రాష్ట్ర మహాసభల గోడపత్రికలను సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులతో కలసి వారు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ నగరంలో కచ్చాప్పి ఆడిటోరియంలో డిసెంబర్ 12,18,14 తేదీలలో నిర్వహిస్తున్నమని, డిసెంబర్ 12న భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తిరుపతిలో జరగబోయే రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 600మంది కార్యకర్తలు హాజరవుతారని తెలియజేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఇచ్చినటువంటి హామీలు తీర్చలేదని బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యార్థులకు తీరని ద్రోహం చేసిందని రాష్ట్రంలో రూ.7400 కోట్ల ఫీజురీయింబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు కేటాయించాలని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్



చేశారు. రాష్ట్రంలో వైద్య విద్యని ప్రైవేటీకరణ పరం చేయకూడదని అదేవిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు పరచకపోతే ఈ 25వ రాష్ట్ర మహాసభల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకొని భవిష్యత్తులో పెద్ద ఆందోళనలు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి పవిత్ర, నరేంద్ర, గీత, అనిత, నరసన్న యూనివర్సిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, వయోవృద్ధుల చట్టం గురించి న్యాయ అవగాహన సదస్సు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని ఎన్జీవో హెూంలో కుప్పం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి.వరుణ్ తేజ ఆధ్వర్యంలో తల్లితండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007 గురించి అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు సీనియర్ వయోవృద్ధులకు వారు పిల్లలు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి వీలుగా ఈ చట్టం సరళమైన, వేగవంతమైన తక్కువ ఖర్చుతో కూడిన న్యాయపరమైన చట్టం అందిస్తుందన్నారు. తమకు తాము పోషించుకోలేని తల్లితండ్రులకు మరియు వయోవృద్ధులకు ఆర్థిక వైద్య, రోజు వారి సురక్షణ అందించడం వారసులకు చట్టబద్ధంగా తప్పనిసరి. భరణం క్లెయిమ్స్ పరిష్కరించడానికి సబ్ డివిజన్, జిల్లాస్థాయిలో ప్రత్యేక నిర్వహణ మెయింటినెన్స్ ట్రిబునల్స్ ఏర్పాటు చేయబడ్డాయని ఈ ట్రిబనల్ 90 రోజుల లోపల నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నిస్తాయి.

**ఆస్తి బదిలీ రద్దు...** సంరక్షణ చేస్తారని షరతులతో సీనియర్ సిటిజన్లు తమ ఆస్తిని బదిలీ చేసినప్పుడు ఆ వ్యక్తికి సంరక్షణ అందించడంలో విఫలమైతే ఆ బదిలీని రద్దు చేయడానికి ఈ చట్టం అనుమతిస్తుందన్నారు. వృద్ధాశ్రయాలు: నిరాధార వయోవృద్ధుల కోసం ప్రతి జిల్లాలో వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించబడ్డాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు వయోవృద్ధుల కు ప్రత్యేక వైద్య సదుపాయాలు ఫిర్యాదును అందించాలని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధారించాలి. వృద్ధులు పోషించాల్సిన బాధ్యతను విస్మరించిన లేదా వారిని వదిలేసినా జైలు శిక్ష లేదా జరిమానా విధించబడుతుంది అని వివరించారు. అనంతరం, జిల్లా ఫర్ యూత్ స్పోర్ట్స్ లయన్స్ ఇంటర్నేషనల్ చైర్ పర్సన్ మహేష్ మాట్లాడుతూ తల్లి దండ్రులను పోషించడం ప్రతి ఒక్కరి బాధ్యత వృద్ధ వయసులో వారి దగ్గర ఉండి చూడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ పోలీస్ ఏఎస్ఐ అమరేష్, రైల్వే పోలీస్ పి.జి సెల్వం, ఎన్జీవో హెూం రిటైర్డ్ ఎంప్లాయిస్, లయన్స్ క్లబ్ మెంబర్స్ పిఎస్ చరణ్, సందీప్ కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

